క్లుప్తంగా

పౌర హక్కులపై అవగాహన


అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్ సరోజిని

మెళియాపుట్టి: పౌరులు తమ హక్కులను కాపాడుకోవాలని తహసీల్దార్ సరోజిని, ఎంపీడీఓ చంద్రకుమారి అన్నారు. మండలంలోని గొధ్ద గ్రామంలో పౌరహక్కుల దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. సంక్షేమ పథకాలు, పౌర హక్కుల విధివిధానాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రజల రక్షణ కోసమే చట్టాలు ఉన్నాయని తెలియజేశారు. వసతి గృహాలలో ప్రభుత్వం కల్పిస్తున్న వసతులపై ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తూ ఉండాలన్నారు. ఆర్ఐ వైకుంఠరావు, సర్పంచ్ ఆదిలక్ష్మి, పలువురు అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో మేలు


ఎన్‌పీఎం షాపును ప్రారంభిస్తున్న ఆఫీస్‌రావు

కొత్తూరు: ప్రకృతి వ్యవసాయం ద్వారా పంటలు సాగు చేస్తే రైతులకు అన్ని విధాలుగా లాభదాయకంగా ఉంటుందని ప్రకృతి వ్యవసాయం మాస్టర్ ట్రైనర్ ఎస్.సూర్యనారాయణ అన్నారు. మండలంలోని అల్తి గ్రామ పంచాయతీ పరిధి తామరగూడలో ప్రకృతి వ్యవసాయ వనరల కేంద్రాన్ని (ఎన్‌పీఎం షాపు) వైఎస్సార్‌సీపీ నాయకుడు సవర ఆఫీస్‌రావు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయానికి అవసరమైన అన్ని రకాల కషాయాలు, ద్రావణాలతోపాటు ప్రభుత్వం గిరిజన రైతులకు రాయితీపై పంపిణీ చేస్తున్న పలు రకాల సాగు పరికరాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఎన్‌పీఎం షాపులను గిరిజన రైతులు వినియోగించుకోవాలని కోరారు. రబీలో రాగి వంటి అరుతడి పంటలు సాగు చేసుకోవాలన్నారు. సీఏఫ్ భీమరాజు, ఫీల్డ్ అసిస్టెంట్ భీముడు తదితరులు పాల్గొన్నారు.

నీలమణిదుర్గ ఆలయానికి పోటెత్తిన భక్తులు


ఆలయం ఎదుట వాహనాలకు పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

పాతపట్నం: ఉత్తరాంధ్రుల ఆరాధ్య దైవం, కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా భక్తుల పూజలందుకుంటున్న నీలమణిదుర్గ అమ్మవారి ఆలయానికి మంగళవారం భక్తులు పోటెత్తారు. దసరా తర్వాత మంగళవారం కావడంతో ఒడిశా రాష్ట్రంలోని పలు ప్రాంతాలతోపాటు శ్రీకాకుళం, విజయనగరం పరిసర గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. వాహనాలకు పూజలు నిర్వహించారు. అమ్మవారికి ముర్రాటలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

ఆటో యూనియన్ కార్యవర్గం ఎన్నిక


ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు

సరుబుజ్జిలి: మణికంఠ ఆటో యూనియన్ కార్యవర్గం ఎన్నిక మంగళవారం నిర్వహించారు. సరుబుజ్జిలి నుంచి పాలకొండ వరకు వెళ్లే ఆటో యూనియన్ ప్రెసిడెంట్‌గా బి.ఉమామహేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్‌గా వి.రాజు, కార్యదర్శిగా ఎస్.కృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు.

అంగన్‌వాడీ సహాయకుల నియామకం

కొత్తూరు: స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో మూడు అంగన్‌వాడీ కేంద్రాలకు ముగ్గురు సహాయకులను ప్రభుత్వం నియమించినట్లు స్థానిక సీడీపీఓ విమల కుమారి మంగళవారం తెలిపారు. నీలకంఠాపురం, కురిగాం-1, హిరమండలం మండలం నౌగూడ కేంద్రాలకు సహాయకులను నియమించినట్లు పేర్కొన్నారు.

11 మద్యం సీసాల స్వాధీనం

పాతపట్నం: మండల కేంద్రంలోని రైల్వే గేట్ సమీపంలో 11 మద్యం సీసాలను స్థానిక పోలీసులు మంగళవారం స్వాధీనం చేసుకున్నారు. పాలకొండ, బూర్జకు చెందిన ఇద్దరు వ్యక్తులు ఒడిశా నుంచి ద్విచక్ర వాహనంపై మద్యం సీసాలు తీసుకువస్తుండగా పట్టుబడ్డారు. వీరిద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పాతపట్నం ఎస్ఐ మహమ్మద్ యాసీన్ తెలిపారు. ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేశామన్నారు.


నరసన్నపేట: కామేశ్వరిపేటలో రోగులకు మందులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్


కొత్తూరు: మెట్టూరు బిట్-2 ఆర్ఆర్ కాలనీలో హెల్త్ రిపోర్ట్ అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

జగనన్న ఆరోగ్య సురక్ష.. ఆరోగ్యానికి రక్ష

గ్రామాల్లోనే మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతోనే జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ప్రజాప్రతినిధులు, అధికారులు పేర్కొన్నారు. పలు పంచాయతీల్లో మంగళవారం వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. స్పెషలిస్టు వైద్యులు హాజరై రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది, అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.
– సాక్షి నెట్‌వర్క్


కొత్తూరు: మెట్టూరు బిట్-2 ఆర్ఆర్ కాలనీలో వైద్య పరీక్షలు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి


జలుమూరు: టెక్కలిపాడులో మందులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్


జలుమూరు: టెక్కలిపాడులో బీపీ పరీక్షలు చేయించుకుంటున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్


పొందూరు: తాడివలసలో మందులను అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

గ్రామాల్లోనే ప్రజలకు మెరుగైన వైద్యం


నరసన్నపేట: మాట్లాడుతున్న ఎంపీపీ మురళి, వైఎస్సార్‌సీపీ నాయకులు

నరసన్నపేట: మండలంలో జగనన్న సురక్ష వైద్య శిబిరాలు విజయవంతమయ్యాయని, గ్రామీణ ప్రాంత ప్రజలకు ఎంతో మేలు జరిగిందని నరసన్నపేట ఎంపీపీ ఆరంగి మురళి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు చింతు రామారావు అన్నారు. నరసన్నపేటలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మంగళవారం విలేకర్లతో మాట్లాడారు. గత నెల 3న సత్యవరంలో ప్రారంభించిన వైద్య శిబిరాలు 22 సచివాలయాల పరిధిలో నిర్వహించామని, 8500 మందికి వైద్య తనిఖీలు చేసి మందులు ఉచితంగా పంపిణీ చేశామని తెలిపారు. పార్టీ నాయకులు రాజాపు అప్పన్న, నేతింటి రాజేశ్వరరావు, బొబ్బాది ఈశ్వరరావు, బగ్గు రమణయ్య, తోట భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

8009 మందికి ఆరోగ్య పరీక్షలు

సారవకోట: మండలంలో సోమవారం వరకు జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా 8009 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించినట్లు ఎంపీడీఓ రాంబాబు మంగళవారం తెలిపారు. 19 సచివాలయాల పరిధిలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని సారవకోట, బొంతు పీహెచ్‌సీ వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో చేపట్టామన్నారు. బద్రి, గుమ్మపాడు సచివాలయాల పరిధిలో ఎక్కువ మంది ఈ కార్యక్రమం ద్వారా వైద్య పరీక్షలు చేయించుకున్నట్లు తెలిపారు.

రూ.24 లక్షలతో తాగునీటి ట్యాంక్ నిర్మాణం

మెళియాపుట్టి: మండలంలోని గొప్పిలి గ్రామంలో 37 ఏళ్ల క్రితం నిర్మాణం చేపట్టిన తాగునీటి పథకం 15 ఏళ్లుగా శిథిలావస్థకు చేరింది. ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితిలో గ్రామ ప్రజలు బిక్కుబిక్కుమంటూ నీటిని పట్టే సందర్భాలున్నాయి. ఈ విషయాన్ని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి దృష్టికి గ్రామ సర్పంచ్ పల్లి జయసుధ, ఎంపీటీసీ సభ్యురాలు కొల్లాన ఇందిరాదేవి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే స్పందించి ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో మాట్లాడి రూ.24 లక్షలతో తాగునీటి పథకాన్ని మంజూరు చేయించారు. ప్రస్తుతం ట్యాంక్ పనులు పూర్తయ్యాయి. దీని సామర్థ్యం 60 వేల లీటర్లు ఉన్నట్లు అధికారులు తెలిపారు.

త్వరలోనే గ్రామానికి నూతన పథకం ద్వారా నీటిని అందజేయనున్నట్లు స్థానిక ప్రజా ప్రతినిధులు తెలిపారు. టీడీపీ ప్రభుత్వంలో తాగునీటి పథకం కోసం అప్పటి పాలకుల వద్ద ప్రజాప్రతినిధులు గోడు వెలిబుచ్చినా ఎవరూ పట్టించుకోలేదన్నారు. ఎమ్మెల్యే రెడ్డి శాంతికి అడిగిన వెంటనే తాగునీటి పథకం మంజూరు చేయించారన్నారు. పనులు సైతం పూర్తికావడానికి సహకారం అందించినందుకు గొప్పిలి గ్రామ ప్రజలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.


నిర్మాణం పూర్తయిన తాగునీటి ట్యాంక్

నేడు రైల్వే ట్రాక్ పనులు

పాతపట్నం: మండలంలోని గంగువాడ గ్రామానికి అనుకుని ఉన్న రైల్వే గేటు వద్ద బుధవారం ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల వరకు రైల్వే ట్రాక్‌పై మరమ్మతులు చేపడుతున్నట్లు ఎస్ఐ మహమ్మద్ యాసిన్ మంగళవారం తెలిపారు. పాతపట్నం-టెక్కలి రోడ్డులో ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా వాహనదారులు సహకరించాలన్నారు. తెంబూరు మీదుగా పాతపట్నానికి రాకపోకలకు ప్రధాన రహదారి కావడంతో వాహనదారులు, ప్రయాణికులు గమనించాలని ఎస్ఐ తెలిపారు.

వల్లభాయ్ పటేల్ సేవలు చిరస్మరణీయం


సరుబుజ్జిలి: పటేల్ చిత్రపటం వద్ద ప్రతిజ్ఞ చేస్తున్న మండల పరిషత్ సిబ్బంది


సారవకోట: పటేల్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న విద్యార్థులు


పాతపట్నం: పటేల్ చిత్రపటాలతో విద్యార్థులు, ఉపాధ్యాయులు

సరుబుజ్జిలి: సర్దార్ వల్లభాయ్ పటేల్ భారత దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని ఎంపీడీఓ పీవీ మురళీమోహన్‌కుమార్ అన్నారు. ఉక్కు మనిషి పటేల్ జయంతిని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో మంగళవారం అధికారకంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి అంజలి ఘటించారు.

సారవకోట మండలంలో..

సారవకోట: సర్దార్ వల్లభాయి పటేల్ జయంతిని పలు పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలలో నిర్వహించారు. చీడిపూడి ప్రాథమిక పాఠశాల ఆవరణలో పటేల్ చిత్రపటానికి విద్యార్థులు, అంగన్‌వాడీ కేంద్రాల చిన్నారులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు పూలమాలు వేసి నివాళులర్పించారు. హెచ్‌ఎం పాటోజు శ్రీనివాసరావు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సుజాత పాల్గొన్నారు.

పాతపట్నం మండలంలో..

పాతపట్నం: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని మంగళవారం నిర్వహించారు. పటేల్ చిత్రపటానికి హెచ్‌ఎం ఎస్.వైకుంఠరావు నివాళులర్పించారు. విద్యార్థులకు వల్లభాయ్ పటేల్ సేవలను వివరించారు. విద్యార్థులు పటేల్ వేషధారణలో ఆకట్టుకున్నారు. ఎన్.తారకరామారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు వైఎస్సార్‌సీపీ సమావేశం

ఆమదాలవలస రూరల్: మండలంలోని కొర్లకోటకు వెళ్లే రహదారిలో ఉన్న శ్రీనివాస కల్యాణ మండపంలో స్పీకర్ తమ్మినేని సీతారాం ఆధ్వర్యంలో సామాజిక సాధికారత బస్సు యాత్రపై బుధవారం ముఖ్య సమావేశం ఏర్పాటు చేసినట్లు స్పీకర్ కార్యాలయం నుంచి మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. బుధవారం ఉదయం 10 గంటలకు నియోజకవర్గ స్థాయి వైఎస్సార్‌సీపీ నాయకులతో సమావేశం ఉంటుందన్నారు. ఈ సమావేశానికి రాష్ట్ర విద్యాశాఖామంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి బొత్స సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, మరి కొంతమంది ముఖ్య నాయకులు హాజరవుతారన్నారు. నవంబర్ 7వ తేదీన ఆమదాలవలస నియోజకవర్గంలో జరగనున్న సామాజిక సాధికారత బస్సు యాత్ర విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశానికి నాలుగు మండలాలకు చెందిన నాయకులు, ఆమదాలవలస మున్సిపాలిటీకి చెందిన మాజీ కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, గృహసారథులు, కన్వీనర్లు పాల్గొనాలని కోరారు.

నేడు కోమర్తిలో గడపగడపకు మన ప్రభుత్వం

నరసన్నపేట: మండలంలోని కోమర్తి పంచాయతీలో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ నిర్వహించనున్నారు. ఈ మేరకు ఎంపీపీ ఆరంగి మురళి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు చింతు రామారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి ఈ కార్యక్రమం ప్రారంభం అవుతుందన్నారు. మండలంలో ఉన్న పార్టీ ప్రధాన నాయకులు, సీనియర్ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

భూ సర్వే ప్రక్రియ వేగవంతం

ఎల్.ఎన్.పేట: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర భూ రీసర్వేను వేగవంతం చేయాలని తహసీల్దార్ ఆర్.అప్పలరాజు అన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం సర్వే సిబ్బందితో సమావేశమయ్యారు. సర్వే పూర్తి చేసిన గ్రామాల్లో సరిహద్దు రాళ్లను పాతే ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. ఆదే విధంగా ఇప్పటివరకు వచ్చిన పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు పంపిణీ చేయాలన్నారు. సర్వే విషయంలో నిర్లక్ష్యంగా పనిచేస్తే చర్యలు తప్పవన్నారు. మరో 14 రెవెన్యూ గ్రామాల్లో చేపట్టిన సర్వే ప్రక్రియను సకాలంలో పూర్తి చేసి అప్పగించాలన్నారు. మండల సర్వేయర్ రెడ్డి గవరయ్య ఉన్నారు.

పరామర్శ..


హిమగిరి నాయుడు కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం: మండలంలోని లాబర గ్రామానికి చెందిన ధర్మాన హిమగిరినాయుడు ఇటీవల మృతి చెందారు. ఎమ్మెల్యే రెడ్డి శాంతి మంగళవారం లాబర గ్రామానికి వెళ్లి హిమగిరినాయుడు కుమారుడు వరప్రసాద్, కుటుంబ సభ్యులను పరామర్శించారు. హిమగిరి నాయుడు చిత్రపటానికి పూలవేసి నివాళులర్పించారు. ఎంపీపీ దొర సావిత్రమ్మ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్, నాయకులు నేతాజీ, చీకటి పద్మరాజు, కాంతారావు, పార్వతీశం, భాను, రాజు, రాము పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీకి ఏర్పాట్లు పూర్తి

- డీఆర్‌డీఓ పీడీ విద్యాసాగర్


బ్యాంకు మేనేజర్‌తో మాట్లాడుతున్న పీడీ విద్యాసాగర్

నరసన్నపేట: జిల్లా వ్యాప్తంగా 30 మండలాల్లో 3,21,940 మందికి వైఎస్సార్ సామాజిక పింఛన్ల పంపిణీకి ఏర్పాట్లు చేశామని డీఆర్‌డీఓ పీడీ విద్యాసాగర్ తెలిపారు. మంగళవారం స్థానిక బజారులోని స్టేట్ బ్యాంకుశాఖ మేనేజర్ శ్రీకర్‌తో పింఛన్ల పంపిణీకి అవసరమైన నగదు ఏర్పాట్లపై చర్చించారు. బ్యాంకు పరిధిలో ఉన్న మండలాలే కాకుండా ఇతర మండలాలకు అవసరం మేరకు నగదు ఏర్పాటు చేయాలని సూచించారు. దీనికి బ్యాంకు మేనేజర్ అంగీకరించారు. అనంతరం పీడీ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా బుధవారం పింఛన్లు పంపిణీకి ఎటువంటి ఆటంకం లేకుండా నగదు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో పింఛన్ లబ్ధిదారులకు రూ.87 కోట్లు అవసరమవుతాయని, ఈ మేరకు ఏర్పాట్లు పూర్తిచేసినట్లు తెలిపారు. గ్రామ వలంటీర్ల ద్వారా ఇంటింటికీ పింఛన్ల పంపిణీ జరుగుతుందన్నారు. నరసన్నపేట ఎంపీడీఓ బి.మధుసూదనరావు, ఈఓపీఆర్డీ రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సంఘాలే మినీ బ్యాంకులు


అవగాహన కల్పిస్తున్న ఏపీఎం కూర్మారావు

ఆమదాలవలస రూరల్: ప్రభుత్వం మహిళా సంఘాలకు అనుకూలంగా తీసుకున్న నిర్ణయం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో పంచ సూత్రాలు పాటిస్తున్న స్వయం శక్తి సంఘాలే మినీ బ్యాంకులుగా వ్యవహరించవచ్చని వైఎస్సార్ క్రాంతి పథం ఏపీఎం పి.కూర్మారావు అన్నారు. మండలంలోని దన్నానపేట గ్రామంలో స్వయం శక్తి సంఘాల సభ్యులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. బ్యాంకులు అందిస్తున్న ప్రధానమైన రెండు సేవలను, ఇక అన్ని ఏ-గ్రేడ్ స్వయం శక్తి సంఘాలు కూడా నిర్వహించవచ్చని తెలిపారు. రికార్డులను సక్రమంగా నిర్వహిస్తూ, సభ్యుల నుంచి డిపాజిట్ల సేకరణ, అవసరం మేరకు అప్పులు ఇచ్చి తిరిగి తక్కువ వడ్డీతో వసూలు చేసుకోవచ్చని వివరించారు. గతంలో ఈ సౌకర్యం లేక మైక్రో ఫైనాన్స్ సంస్థల ద్వారా అధిక వడ్డీలకు అప్పులు చేయాల్సి వచ్చేదని, ప్రభుత్వ నిర్ణయంతో సొంత నిధులను వినియోగించుకునే అవకాశం వచ్చిందన్నారు. పొదుపు మహిళలు తమ సొంత అవసరాలైన పిల్లల చదువు, కుటుంబ సభ్యుల ఆరోగ్యం, చిరు వ్యాపారాలకు పెట్టుబడులు, వ్యవసాయ పెట్టుబడులు, కుటుంబ అవసరాలకు తమ స్వయం శక్తి సంఘంలో తీర్మానం చేసుకొని పొదుపు ఖాతా నుంచి అప్పుగా వినియోగించుకోవచ్చన్నారు. వడ్డీ కూడా సంఘ సభ్యుల నిర్ణయం ప్రకారమే ఉంటుందన్నారు. దీని ద్వారా వచ్చిన వడ్డీ అంతా సంఘంలోని సభ్యులకే చెందుతుందన్నారు. గ్రామ సంఘం వీఓఏ రమణమ్మ, అధ్యక్షురాలు ఉషారాణి, పుష్ప పాల్గొన్నారు.

విశాఖ ఉక్కు.. ఆంధ్రుల హక్కు


నినాదాలు చేస్తున్న నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు

పాతపట్నం: విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు అందరి కలిసి పోరాటం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొన్న శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. పాతపట్నం సీహెచ్‌సీ సమీపంలో విశాఖ ఉక్కు.. ఆంధ్రుల హక్కు పేరులో అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల ఆస్తులను పరిరక్షించాలన్నారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి లండ వెంకటరావు, సీపీఐ నాయకుడు చాపర వెంకటరమణ, నాయకులు కె.సాగర్, నవీన్, దుర్యోధన, పి.లక్ష్మయ్య, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ వలంటీర్ పోస్టులకు నోటిఫికేషన్

సారవకోట: మండలంలో ఖాళీగా ఉన్న రెండు గ్రామ వలంటీర్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు ఎంపీడీఓ రాంబాబు మంగళవారం తెలిపారు. దీంట్లో రామకృష్ణాపురం సచివాలయం పరిధిలోని కూర్మనాథపురం పంచాయతీలో క్లస్టర్-5, బుడితి సచివాలయం పరిధిలోని క్లస్టర్-6లో వలంటీర్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు చెప్పారు. అర్హత ఉన్నవారు ఈ నెల 2వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

కొత్తూరు: మండలంలోని పది గ్రామ సచివాలయల పరిధిలో 13 గ్రామ వలంటీర్ పోస్టులకు దరఖాస్తులు కోరుతున్నట్లు ఎంపీడీఓ ఎం.పావని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత గల అభ్యర్థులు ఈ నెల 2వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. 18 నుంచి 35 ఏళ్ల లోపు వయస్సు ఉండాలన్నారు. పదో తరగతి పాస్ అయి ఉండాలన్నారు. కడుము గ్రామ సచివాలయం పరిధిలోని క్లస్టర్-4లో బీసీ జనరల్, క్లస్టర్-13లో ఎస్సీ ఉమెన్, గూనభద్ర క్లస్టర్-4లో బీసీ మహిళ, మాతల క్లస్టర్-1లో బీసీ జనరల్, కాకరగూడ క్లస్టర్-15లో ఎస్టీ మహిళ, మెట్టూరు బిట్-1లోని క్లస్టర్ 11లో బీసీ మహిళ, గురండిలోని క్లస్టర్-9లో ఓసీ జనరల్, క్లస్టర్-13లో బీసీ మహిళ, మహర్తాపురం క్లస్టర్-9లో ఎస్సీ మహిళ, ఆకులతంపర క్లస్టర్-5లో బీసీ మహిళ, నివగాం క్లస్టర్-6లో బీసీ మహిళ, క్లస్టర్-9లో బీసీ మహిళ, పొనుటూరు క్లస్టర్-4లో బీసీ జనరల్ కేటగిరిలకు కేటాయించినట్లు తెలిపారు. పూర్తి వివరాలకు 87900 07109 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

పంటకు రక్షణగా..


జోగివలస ప్రాంతంలో అడవి జంతువుల నుంచి రక్షణగా ఏర్పాటు చేసిన కంచె


జంబాడ ప్రాంతంలో అడవి జంతువుల నుంచి రక్షణ కోసం ఏర్పాటు చేసిన అరప

ఎల్.ఎన్.పేట: కొండల దిగువన ఉన్న అటవీ ప్రాంతంలో సాగు చేస్తున్న పంటలను అడవి పందులు, ఇతర జంతువులు ధ్వంసం చేస్తున్నాయి. అడవి జంతువుల నుంచి పంటను కాపాడుకునేందుకు రక్షణ మార్గాలను రైతులు చేపట్టారు. మండలంలోని జంబాడ, జోగివలస, కారిగూడ, మెట్టుగూడ, బాలేరు, మురగడలోవ తదితర అటవీ ప్రాంతాల్లోని పంటలను అడవి జంతువుల ఎక్కువగా ధ్వంసం చేస్తున్నాయని గిరిజన రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పంటను కాపాడుకునేందుకు పొలం గట్లుపై అరపలు వేసి ఇద్దరు, ముగ్గురు రైతులు కలిసి శబ్దం చేస్తుంటారు. కొన్ని సందర్భాల్లో పటాసులు కాల్చుతుంటారు. ఇలా చేయటం వల్ల అక్కడ మనుషులు ఉన్నారని భావించిన అడవి పందులు పంట తినేందుకు భయపడతాయన్నారు. కొందరు గిరిజన రైతులు పొలం చుట్టూ కంచెలు ఏర్పాటు చేస్తున్నారు. పంటను అడవి జంతువుల నుంచి కాపాడుకునేందుకు అనేక ప్రయత్నాలు చేస్తున్నారు.